# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**ప్రత్యేక బులెటిన్ నెం. 2/2021** **తేది:06.09.2021**

రాష్ట్రంలో 01. 06. 2021 నుండి 06. 09. 2021 వరకు 620.2 మీ.మీ.కు గాను 796.2 మీ.మీ వర్షపాతం అనగా 28 శాతం అధిక వర్షపాతం నమోదయ్యింది. రాష్టంలో మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, సంగారెడ్డి, మెదక్, సూర్యాపేట్ మరియు ములుగు జిల్లాలలో సాధారణ వర్షపాతం మరియు మిగతా అన్ని జిల్లాలో సాధారణంకంటే అధిక వర్షపాతం నమోదయ్యింది. గడిచిన మూడు రోజులలో కూడా రాష్ట్రంలో విస్తారంగా వర్షాలు కురిసాయి.

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు రెండు రోజులలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలో మోస్తరు నుండి అక్కడక్కడ భారీ వర్షాలు నుండి అతిభారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. కావున రైతులు ఈ క్రింది సూచనలు పాటించవలసిందిగా కోరుతున్నాము.

### వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల్లో నుండి మురుగు నీటిని తీసివేయాలి మరియు మురుగునీరు పోవడానికి కాలువలు చేసుకోవాలి.
- రాబోవు రెండు రోజులలో కూడ అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే సూచనలున్నందున, పంటలలో మందులను పిచికారీ చేయడం వాయిదా వేసుకోవాలి.

### వరి

- ముంపునకు గురైన వరి పొల్లాలో మురుగు నీటిని తీసివేయాలి మరియు తాత్కాలికంగా నత్రజని ఎరువులు వేయడం ఆపేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో బాక్టీరియా ఎండాకు తెగులు సోకుటకు అనుకూలం, తొలిదశ వ్యాప్తి నివారణకు, మురుగు నీటిని తీసివేసి 0.4 గ్రా. అగ్రిమైసిన్ లేదా 0.2 గ్రా. ప్లాంటోమైసిన్ మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో వరిలో ఆకుముడత సోకుటకు అనుకూలం, నివారణకు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 2 గ్రా. కార్టాప్ హైడ్రోక్లోరైడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## ప్రత్తి

- అధిక వర్షాలు మరియు ఆకాశం మేఘావృతమై ఉండడం వలన ప్రత్తిలో వడలు తెగులు సోకుటకు అనుకూలం. తెగులు గమనించినచో నివారణకు, 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటర్ నీటికి కలిపి మొక్క మొదలు చుట్టూ నేలను తడపాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కాయ కుళ్ళు తెగులు సోకుటకు అనుకూలం, నివారణకు 10 లీటర్ల నీటికి 1గ్రా. పౌషామైసిన్ లేదా 1గ్రా. స్ట్రెప్టోసైక్లిన్ మందును కలిపి 15 రోజుల వ్యవధిలో మూడు సార్లు పిచికారి చేసుకోవాలి.
- ఆకుమచ్చ తెగులు మరియు రసం పీల్చే పురుగుల నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మరియు 1.5 గ్రా. ఎసిఫేట్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో గూడు రాలుటకు అనుకూలం, నివారణకు, 2 మీ.లి. ప్లానోఫిక్స్ మందును పది లీటర్ల నీటికి కలిపి పది రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.
- వర్షాలు ఆగిన తర్వాత పైపాటుగా అదనపు మోతాదుగా ఎకరానికి 35 కిలోల యూరియా మరియు 10 కిలోల పోటాష్ వేసుకోవాలి.
- ప్రత్తిలో వర్షాలు ఆగిన తర్వాత, నేలలో పైపాటుగా ఎరువులు వేయలేని పక్షంలో 20 గ్రా. యూరియా లేదా 10 గ్రా. మల్టీ-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## కంది

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కందిలో పైటోఫ్తోరా ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట వ్యాప్తి నివారణకు 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడపాలి.
- ఆకుమచ్చ తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- వర్షాలు ఆగిన తర్వాత 10 గ్రా. మల్టీ-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

## మొక్కజొన్న

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ఎర్వీనియ ఎండు తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 100 కిలోల వేప పిండి మరియు 4 కిలోల బ్లీచింగ్ పౌడర్ కలిపి పొలమంతా చల్లుకోవాలి.

## సోయాచిక్కుడు

- వర్షాలు ఆగిన తర్వాత, నేలలో పైపాటుగా ఎరువులు వేయలేని పక్షంలో 20 గ్రా. యూరియా లేదా 10 గ్రా. మల్టీ-కె మందును ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు సోయాచిక్కుడులో ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, నివారణకు 2.5 గ్రా. కార్బెండజి మ్ + మాంకోజెబ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకుటకు అనుకూలము. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231